BCINEET
OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE
Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 132 | సోమవారం | 25-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

# ధనుష్ కర

## ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్




కోలీవుడ్ స్టార్ ధనుష్ హీరోగా నటించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'కర'. భారీ అంచనాల మధ్య ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం.. మొదటి షో నుంచే మంచి టాక్ తెచ్చుకుంది. 1991లో జరిగిన గల్ఫ్ యుద్ధం, అప్పట్లో దేశంలో ఏర్పడిన ఇంధన సంక్షోభం వంటి వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ మూవీ థియేటర్స్‌లో సందడి చేసిన నెలరోజులకు ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అయింది. 'కర' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోగా.. మే 28 నుంచి స్ట్రీమింగ్ కాబోతుంది. కాగా.. ఈ ఇంటెన్స్ పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్‌కు విఘ్నేష్ రాజా దర్శకత్వం వహించగా.. ప్రేమలు ఫేమ్ బ్యూటీ మమిత బైజు హీరోయిన్‌గా నటించింది. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించాడు. ఈ చిత్రాన్ని తెలుగులో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ పతాకాలపై సిహెచ్ సతీష్ కుమార్, రాజేష్ కుమార్ బొబ్బర గ్రాండ్‌గా రిలీజ్ చేశారు.

# పెద్ది కి కొత్త కష్టాలు

టాలీవుడ్ మోస్ట్ అవేటెడ్ మూవీ 'పెద్ది' థియేట్రికల్ ప్రదర్శనపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సినిమా ప్రదర్శనకు సంబంధించి తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ఒక కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. 'పెద్ది' చిత్ర ప్రదర్శనకు గానూ తమకు ఖచ్చితంగా పర్సంటేజ్ (వాటా) ఇవ్వాల్సిందేనని, నిర్మాతలు ఆ పర్సంటేజ్‌కు అంగీకరిస్తూ ఒప్పందంపై సంతకం చేసి ఇస్తేనే థియేటర్లలో సినిమా ఆడిస్తామని ఎగ్జిబిటర్లు తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తమ సుదీర్ఘ నిరీక్షణను, ఆవేదనను మీడియాతో పంచుకున్నారు. "అంతకుముందు 'హరిహర వీరమల్లు" సినిమా విడుదల సమయంలోనే మేము ఈ పర్సంటేజ్ డిమాండ్‌ను గట్టిగా వినిపించాలనుకున్నాం. అయితే ఆ సమయంలో డిమాండ్లు పెడితే సినిమాకు ఇబ్బంది అవుతుందని కొందరు కోరడంతో ఇండస్ట్రీ హితం కోరి వెనక్కి తగ్గాం. ఆ తర్వాత నుంచి మా డిమాండ్‌ను నిరంతరం వినిపిస్తూనే ఉన్నాం. ఇప్పుడు 'పెద్ది' సినిమా కూడా వాయిదా పడుతూ ఇక్కడి వరకు వచ్చింది" అని వారు పేర్కొన్నారు.

పర్సంటేజ్ విషయంలో నిర్మాతలు కావాలనే కాలయాపన చేస్తున్నారని ఎగ్జిబిటర్లు ఆరోపించారు. "పోనీ ఈ 'పెద్ద' సినిమాను వదిలేసి, వచ్చే తదుపరి పెద్ద సినిమా నుండి ఈ నిబంధన అమలు చేద్దామని కొందరు అంటున్నారు. లేదా ఈ నిర్ణయాన్ని అమలు చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని కోరుతున్నారు. ఇలా వాయిదాలు వేసుకుంటూ పోవడం ఇక ఎంతమాత్రం కరెక్ట్ కాదని భావించాం. అందుకే 'పెద్ది' సినిమా నుంచే ఖచ్చితంగా పర్సంటేజ్ పద్ధతిలోనే ఆడించాలని గట్టి నిర్ణయం తీసుకున్నాం" అని అసోసియేషన్ స్పష్టం చేసింది. రాష్ట్రంలోని 250 మంది థియేటర్ ఎగ్జిబిటర్లందరిదీ ఒకటే మాట అని, ఎవరూ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని వారు తేల్చి చెప్పారు. డిమాండ్లకు నిర్మాతలు అంగీకరించి సంతకం పెడితేనే ప్రదర్శనకు సహకరిస్తామని, లేనిపక్షంలో సినిమాను థియేటర్లలో ఆడించబోమని అల్టిమేటం జారీ చేశారు. సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతున్న వేళ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ తీసుకున్న ఈ కఠిన నిర్ణయం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మరి ఈ వివాదంపై 'పెద్ద' చిత్ర నిర్మాతలు ఎలా స్పందిస్తారో చూడాలి.




# అవన్నీ ఫేక్





'సప్త సాగరాలు దాటి' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన యంగ్ బ్యూటీ రుక్మిణి వసంత్.. ప్రస్తుతం వరుస ప్రాజెక్టులు చేస్తూ బిజీ లైఫ్ లీడ్ చేస్తుంది. అయితే.. బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులు చేస్తున్నప్పటికీ ఈ అమ్మడుకి సరైన హిట్ పడలేదు. ప్రస్తుతం రుక్మిణి వసంత్ తన ఆశలన్నీ ఎన్టీఆర్ 'డ్రాగన్' పైనే పెట్టుకుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న ఈ బ్యూటీకి సంబంధించిన బికినీ వీడియో క్లిప్స్, ఫొటోస్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. సినిమాల్లో హిట్స్ లేక సోషల్ మీడియాలో ఇలాంటి పనులు చేస్తుందా అంటూ నెట్టింట ట్రోల్స్ కూడా స్టార్ట్ అయ్యాయి. ఈ క్రమంలోనే నెట్టింట వైరల్‌గా మారిన బికినీ వీడియోపై స్పందిస్తూ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ షేర్ చేసింది రుక్మిణి.

'నేను అని చెప్పుకుంటూ ఆన్‌లైన్‌లో ప్రచారం అవుతున్న కొన్ని ఏఐ-సృష్టించిన వీడియోలు, ఫొటోలు నా బృందం అండ్ నేను గమనించాము. ఈ చిత్రాలు పూర్తిగా నకిలీవి.. అలాగే కల్పితమైనవని నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఇలాంటి తారుమారు చేయబడిన కంటెంట్‌ను సృష్టించడం, ప్రచారం చేయడం అత్యంత బాధ్యతారాహిత్యం అండ్ గోప్యత యొక్క తీవ్రమైన ఉల్లంఘన. మేము ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ చిత్రాలను సృష్టించి, వ్యాప్తి చేయడంలో పాలుపడిన వారిపై అవసరమైన చట్టపరమైన, అండ్ సైబర్‌క్రైమ్ చర్యలను ప్రారంభిస్తున్నాము. ప్రతిఒక్కరూ ఇలాంటి కంటెంట్‌ను షేర్ చేయడం, లేదా దాని గురించి మాట్లాడుకోవడం మానుకోవాలని అభ్యర్థిస్తున్నాము' అంటూ నోట్ షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారడంతో.. ఆ బికినీ వీడియో తనది కాదని తెలుసుకున్న అభిమానులు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు.

# 'లెనిన్'

## టీజర్ వచ్చేసింది




అక్కినేని ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'లెనిన్' టీజర్ వచ్చేసింది. అఖిల్ హీరోగా, యువ దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ఈ చిత్రం వాయిదాలు పడుతూ వస్తుండగా అభిమానులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఇక ఫైనల్‌గా జూన్ 26న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అవుతుండగా ప్రమోషన్స్‌తో ప్రేక్షకుల్లోకి చిత్రాన్ని తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. టీజర్ గమనించినట్లైతే.. భాగ్యశ్రీ బోర్సే నటకం ప్రదర్శిస్తున్న క్లిప్‌తో స్టార్ట్ అవ్వడగా.. 'ఈ లెనిన్ గాడు నిప్పు.. మనోడు వస్తున్నాడు.. నేను తప్పిపోయి రాలేదు మీ అందరినీ వెతుక్కుంటూ వచ్చా' అంటూ అఖిల్ చెప్పిన డైలాగ్స్ హైలెట్‌గా నిలిచాయి. అలాగే అఖిల్ బొట్టు పెట్టుకుని కూల్ అండ్ ఇన్నోసెంట్ లుక్‌లో కనిపిస్తూనే.. మాస్ ఎలిమెంట్స్, ఫైట్స్‌తో అదరగొట్టాడు. మొత్తంగా ఈ టీజర్‌తో మనోడు ఈసారి హిట్ కొడతాడు అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు అక్కినేని ఫ్యాన్స్.

అఖిల్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అవుతున్న సరైన హిట్ ఇప్పటికీ పడకపోవడంతో.. అఖిల్‌తో పాటు అక్కినేని ఫ్యాన్స్ సైతం 'లెనిన్'పైనే ఆశలు పెట్టుకున్నారు. దీంతో అఖిల్ సైతం ఈ చిత్రం కోసం ఎంతో కష్టపడినట్లు తాజాగా రిలీజ్ చేసిన టీజర్ చూస్తే అర్థం అవుతుంది. అంతే కాకుండా.. రిలీజ్ చేసిన టీజర్‌లో యాక్షన్, ఎమోషనల్ సీన్స్, మాస్ అంశాలు సమపాళ్లలో ఉండటంతో ఈ సినిమా కచ్చితంగా అఖిల్‌కు మంచి కమ్ బ్యాక్ ఇస్తుందని ఆశిస్తున్నారు ఫ్యాన్స్. కాగా.. ఈ చిత్రంలో నిఖిల్ సరసన యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుంది.

BCINEET OTT DISTRIBUTION RELEASE


# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper


GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 132 | సోమవారం | 25-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938



# పని మనుషుల కోసం

## సోనమ్ కీలక నిర్ణయం

బాలీవుడ్ బ్యూటీ సోనమ్ కపూర్ జంట ఇప్పటికే లండన్‌లోని నాటింగ్ హిల్స్ ప్రాంతంలో సుమారు రూ. 270 కోట్ల విలువైన భారీ బంగ్లాను కొనుగోలు చేసి, దాన్ని రీ-డెవలప్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే, తాజాగా అదే ప్రాంతంలో మరో రూ. 51 కోట్ల ఖర్చుతో ఐదు ఫ్లాట్లను కొనుగోలు చేశారట. ఈ ఫ్లాట్లను వారు తమ సెక్యూరిటీ, వంట మనుషులు, ఇతర గృహ సిబ్బంది నివాసం కోసం కేటాయించారనే వార్త బయటకు రావడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. "బిలియనీర్లు మా ప్రశాంతమైన నివాస ప్రాంతాన్ని తమకు నచ్చినట్లు మార్చేస్తున్నారు" అని స్థానికులు కౌన్సిల్‌కు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ భారీ మార్పులు చేస్తున్నారని, తాము దీనిపై అభ్యంతరం చెబితే బెదిరింపులు కూడా వస్తున్నాయని కొందరు ఆరోపించారు. ఈ నిర్మాణాల వల్ల ఆ వీధిలో ట్రాఫిక్ పెరగడమే కాకుండా, ప్రశాంతత దెబ్బతింటుందని వారు వాదిస్తున్నారు. ఈ వివాదం పెద్దదవ్వడంతో సోనమ్ కపూర్ ప్రతినిధులు స్పందించారు. ఈ కొనుగోళ్లతో కపూర్ కుటుంబానికి లేదా ఆనంద్ అహుజాకు నేరుగా ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆస్తులను కేవలం ఒక వ్యాపార పెట్టుబడి లాగా మాత్రమే ఒక ప్రైవేట్ కంపెనీ ద్వారా కొనుగోలు చేశారని, స్థానికులను బెదిరించారనే వార్తల్లో ఎలాంటి నిజం లేదని వారు తేల్చి చెప్పారు. అక్కడి స్థానికులకు మధ్య జరుగుతున్న ఈ వివాదం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.



# 'రెబల్' అందుకే ఫ్లాప్ అయింది

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'రెబల్' చిత్రం భారీ అంచనాల నడుమ విడుదలై బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. ఈ సినిమాలో తమన్నా, దీక్షా సేథ్ హీరోయిన్లుగా నటించగా, రాఘవ లారెన్స్ దర్శకత్వం వహించారు. తాజాగా ప్రముఖ రైటర్ డార్లింగ్ స్వామి ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫెయిల్ కావడానికి గల కారణాలను వివరించారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "ప్రభాస్ హీరో కావడం, అలాగే 'కాంచన' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత రాఘవ లారెన్స్ దర్శకత్వం వహించిన సినిమా కావడంతో 'రెబల్'పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

అలాగే లారెన్స్ 'రెబల్' సినిమా కథపై కంటే కూడా ప్రభాస్‌ను ఎంత స్టైలిష్‌గా చూపించాలి, ప్రతి సీన్ ఎంత అందంగా ఉండాలి అన్న దానిపై ఎక్కువ దృష్టి పెట్టారు. యాక్షన్ బ్లాక్స్ కూడా అద్భుతంగా ఉండాలని భావించి, వాటిని అదే స్థాయిలో డిజైన్ చేసి తెరపై చూపించారు. అయితే సినిమాను స్టైలిష్‌గా చూపించాలనే ప్రయత్నంలో కథ కాస్త పక్కకు వెళ్లింది. అదే ఈ సినిమా ఫెయిల్యూర్‌కు ఒక ప్రధాన కారణంగా మారింది. అయినప్పటికీ ప్రభాస్ అత్యంత స్టైలిష్‌గా కనిపించిన చిత్రాల్లో 'రెబల్'కు ఇప్పటికీ మంచి స్థానం ఉంటుందని డార్లింగ్ స్వామి చెప్పుకొచ్చారు.



# 'బాహుబలి' చూసాకే


## తెలుగు సినిమాపై ప్రేమ పెరిగింది

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే. దాదాపు చాలా ఏళ్ల తర్వాత ఆయన ఒక స్ట్రెయిట్ తెలుగు ప్రాజెక్ట్‌ను ఒప్పుకోవడంతో అందరిలోనూ ఆసక్తి నెలకొంది.

భోపాల్ ఈవెంట్ సాక్షిగా రెహమాన్ ఈ విషయంపై స్పందిస్తూ.. రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' సక్సెస్ చూశాకే తనకు తెలుగు సినిమాతో కలిసి ప్రయాణించాలనే బలమైన కోరిక కలిగిందని మనసులోని మాటను బయటపెట్టారు.

'తెలుగు సినిమా ఇండస్ట్రీ స్థాయిని 'బాహుబలి' ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికో తీసుకెళ్లింది. ఆ సినిమా సాధించిన ఘన విజయం, సృష్టించిన ఇంపాక్ట్ చూసిన తర్వాత.. నేను కూడా ఖచ్చితంగా ఒక మంచి తెలుగు సినిమాకు పని చేయాలి, అక్కడి మేకర్స్‌తో కలిసి ప్రయాణించాలి అని బలంగా అనుకున్నాను. ఆ సమయంలోనే దర్శకుడు బుచ్చిబాబు సన 'పెద్ది' లాంటి ఒక అద్భుతమైన, ఎమోషనల్ రస్టిక్ కథతో నా ముందుకు వచ్చారు. రామ్ చరణ్ లాంటి గ్లోబల్ స్టార్ నటిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో భాగమవ్వడం చాలా సంతోషంగా ఉంది' అని రెహమాన్ చెప్పుకొచ్చారు. గతంలో తెలుగులో 'నాని', 'కొమరం పులి', 'సాహసం శ్వాసగా సాగిపో' వంటి చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చిన రెహమాన్.. చాలా గ్యాప్ తర్వాత చరణ్ సినిమా కోసం ట్యూన్స్ కంపోజ్ చేశారు. నిన్నటి భోపాల్ ఈవెంట్‌లో ఈ సినిమా నుండి ఏకంగా రెండు పాటలను ఆయన తన టీమ్‌తో కలిసి స్టేజ్‌పై లైవ్‌లో పర్ఫార్మ్ చేసి ప్రేక్షకులను ఊపేశారు.

# రవితేజ ట్రిపుల్ ధమాకా



మాస్ మహారాజా రవితేజ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎల్లప్పుడూ విభిన్నమైన కథలను ఎంచుకుంటూ, బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను అలరించే రవితేజ, ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన మైలురాయి వైపు అడుగులు వేస్తున్నారు.

ఒకవైపు పవర్‌ఫుల్ ఫ్యామిలీ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న 'ఇరుముడి' సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతుండగా, మరోవైపు ఇద్దరు టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్లతో భారీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టి ఫిలిం నగర్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారారు.

వైవిధ్యమైన కథాంశాలతో ఇండస్ట్రీలో తమకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న దర్శకులు వివేక్ ఆత్రేయ, హసిత్ గోలిలతో రవితేజ చేతులు కలపడం టాలీవుడ్‌లో సరికొత్త సంచలనానికి తెరలేపింది.

ప్రస్తుతం రవితేజ నటిస్తున్న 'ఇరుముడి' చిత్రంపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు ఉన్నాయి. క్లాస్ అండ్ ఎమోషనల్ కథలను అద్భుతంగా తెరకెక్కించే శివ నిర్వాణ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఇప్పటికే యాభై శాతానికి పైగా షూటింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఆ తర్వాత వివేక్ ఆత్రేయ, హసిత్ గోలి సినిమాలు లైన్ లో ఉన్నాయి.

ఈ ముగ్గురు ప్రామిసింగ్ ఫిల్మ్‌మేకర్ల కాంబినేషన్‌లో రాబోతున్న కంటెంట్ బాక్సాఫీస్ వద్ద పక్కాగా హ్యాట్రిక్ హిట్‌ను అందుకోవడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు బలంగా నమ్ముతున్నారు.

# సినీ చిత్ర
THERE'S SOMETHING HERE FOR EVERYONE
Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 132 | సోమవారం | 25-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938



GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >


## 'కరుప్పు' కలెక్షన్ల సునామీ




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, సౌత్ క్వీన్ త్రిష కాంబినేషన్‌లో వచ్చిన లేటెస్ట్ సెన్సేషన్ 'కరుప్పు' (తెలుగులో 'వీరభద్రుడు'). థియేటర్లలో విడుదలైన మొదటి రోజు నుంచే ఈ సినిమా పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. కలెక్షన్ల పరంగా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో, సినిమా సాధించిన భారీ విజయానికి కృతజ్ఞతగా చిత్ర బృందం ఘనంగా సంబరాలు జరుపుకుంది. చిత్ర కథానాయిక త్రిష ఈ సక్సెస్ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను సోషల్ మీడియా వేదికగా పంచుకోవడంతో అది కాస్తా వైరల్‌గా మారింది.

సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ టాక్ సొంతం చేసుకోవడంతో మూవీ టీమ్ అంతా ఒకచోట చేరి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలో హీరోయిన్ త్రిష, హీరో సూర్య, దర్శకుడు ఆర్జే బాలాజీ ముఖ్య ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా త్రిష అందరి సమక్షంలో కేక్ కట్ చేసి చిత్ర విజయాన్ని ఎంజాయ్ చేశారు.

తనను, తన సినిమాను ఇంతగా ఆదరించిన ప్రేక్షకులకు, అభిమానులకు త్రిష మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేయగా, సూర్య, త్రిషల అభిమానులు ఆ వీడియోను నెట్టింట తెగ ట్రెండ్ చేస్తున్నారు. చాలా కాలం తర్వాత ఈ క్రేజీ కాంబినేషన్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేయడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.

'కరుప్పు' చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. కేవలం 10 రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 220 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. సూర్య పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్, త్రిష యాక్టింగ్, మరియు ఆర్జే బాలాజీ అద్భుతమైన స్క్రీన్ ప్లే, దర్శకత్వ ప్రతిభే ఈ భారీ విజయానికి కారణమని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. తెలుగు వెర్షన్ 'వీరభద్రుడు' కూడా రెండు రాష్ట్రాల్లో మంచి వసూళ్లను సాధిస్తూ దూసుకుపోతోంది. లాంగ్ రన్‌లో ఈ సినిమా మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## 'టాక్సిక్'లో భారీ ట్విస్ట్
## లీక్ చేసిన యష్




కన్నడ స్టార్ హీరో యష్ నటించిన 'కేజీఎఫ్' ఫ్రాంచైజీ భారతీయ బాక్సాఫీస్‌ను ఏ స్థాయిలో కుదిపేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రాకీ భాయ్ పాత్రతో దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న యష్, ఇప్పుడు దాదాపు మూడేళ్ల గ్యాప్ తర్వాత మరో భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'టాక్సిక్' సినిమా ఇప్పటికే సినీ వర్గాల్లో భారీ అంచనాలను సృష్టిస్తోంది. ప్రముఖ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ డ్రామా ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్నట్లు తెలుస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్, దక్షిణాది సినీ పరిశ్రమలకు చెందిన పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

ముఖ్యంగా కియారా అద్వానీ, నయనతార, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్ వంటి స్టార్ హీరోయిన్లతో సినిమా క్యాస్టింగ్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటికే ఈ సినిమాపై అనేక రకాల ఊహాగానాలు వినిపిస్తున్న వేళ, తాజాగా హీరో యష్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని మరింత పెంచాయి. ఈ చిత్రంలో కియారా అద్వానీ, నయనతార పాత్రలకు సంబంధించి ఆయన ఒక ఆసక్తికరమైన హింట్ ఇచ్చారు. యష్ మాట్లాడుతూ, కియారా అద్వానీ, నయనతార ఇద్దరూ ఈ సినిమాలో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించనున్నారని సూచించారు. అయితే ఇవి సాధారణ విలన్ పాత్రలు కాకుండా, బలమైన వ్యక్తిత్వం కలిగిన 'బ్యాడ్యాస్ ఉమెన్ క్యారెక్టర్స్' అని పేర్కొన్నారు. స్క్రీన్‌పై వారి పాత్రలు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగిస్తాయని, ప్రేక్షకులు ఇప్పటివరకు చూడని కోణంలో వారిని చూపించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

సాధారణంగా హీరోయిన్ల పాత్రలు ఎక్కువగా గ్లామర్ లేదా సపోర్టింగ్ పాత్రలకే పరిమితమవుతుంటాయి. కానీ 'టాక్సిక్'లో మాత్రం మహిళా పాత్రలకు కథలో కీలక ప్రాధాన్యత ఉంటుందని యష్ మాటల ద్వారా అర్థమవుతోంది. ముఖ్యంగా నయనతార, కియారా పాత్రలు కథను కొత్త మలుపులు తిప్పే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు, స్టైలిష్ ప్రెజెంటేషన్ విషయంలో మేకర్స్ ఎలాంటి రాజీ పడటం లేదని సమాచారం. యష్ కూడా ఈ సినిమా కోసం ప్రత్యేకమైన లుక్‌తో పాటు పాత్రపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే, ఈ సినిమాను ఈ ఏడాది ఆగస్టులో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్రబృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. విడుదలకు ముందు దేశవ్యాప్తంగా భారీ ప్రమోషన్లను ప్రారంభించేందుకు కూడా మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## 'సేవ్ ది టైగర్స్ సీజన్ 3' టీంలో వెన్నెల కిశోర్




తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని డైరెక్టర్ మహి వి రాఘవ్. ఓ వైపు సినిమాలతో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ టాలెంటెడ్ డైరెక్టర్ మరోవైపు వెబ్ సిరీస్‌లతో కూడా ఎంటర్‌టైన్ చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. ప్రదీప్ అద్వైతం రచనలో మహి వి రాఘవ్ డైరెక్ట్ చేసిన పాపులర్ వెబ్ సిరీస్ సేవ్ ది టైగర్స్. ఇప్పటికే సీజన్ 1, సేవ్ ది టైగర్స్ సీజన్ 2 వెబ్ షోలు డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతున్నాయి. ఈ ఫ్రాంచైజీలో సేవ్ ది టైగర్స్ సీజన్ 3కి కూడా రాబోతుందని తెలిసిందే.

జూన్ నెల నుంచి సేవ్ ది టైగర్స్ సీజన్ 3 సెట్స్ పైకి వెళ్లనుందని వార్తలు కూడా వచ్చాయి. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎక్జయిటింగ్ అప్‌డేట్ రానే వచ్చింది. మహి వి రాఘవ్ టీం నయా పోస్టర్ విడుదల చేసింది. మూడింతల వినోదంతోపాటు మూడు రెట్ల అయోమయం, మూడింతల మోత మోగించేందుకు టైగర్స్ మళ్లీ వస్తున్నాయి.. సేవ్ ది టైగర్స్ 3 జియోహాట్ స్టార్‌లో సందడి చేయనుందని తెలియజేశారు మేకర్స్.

రెండు సీజన్లలో ఇప్పటికే ప్రియదర్శి-జోర్దార్ సుజాత, కృష్ణచైతన్య, దేవియాని శర్మ, అభినవ్ గోమటం-పావన్ గంగిరెడ్డి క్రేజీ కామిక్ అండ్ సీరియస్ టచ్ ఉన్న రోల్స్ ఎంటర్ టైన్ చేయగా.. వీరంతా సీజన్ 3లో కూడా మళ్లీ సందడి చేయనున్నారు. అయితే సూపర్ కామిక్ టైమింగ్‌తో అదరగొట్టే వెన్నెల కిశోర్ సీజన్ 3లో జాయిన్ అయ్యాడు. తాజా పోస్టర్ చూస్తుంటే వెన్నెల కిశోర్ సేవ్ ది టైగర్స్ టీంకు మధ్య నారథుడిలా ఉండబోతున్నాడని డైరెక్టర్ హింట్ ఇచ్చేశాడా..? అని చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్. ప్రదీప్ అద్వైతం, మహి వీ రాఘవ్ క్రియేషన్‌లో రాబోతున్న సీజన్ 3ని శ్రీరామ్ ఎరగం డైరెక్ట్ చేస్తుండగా.. అజయ్ అరసాడ మ్యూజిక్ అందిస్తున్నాడు.

ఈ సిరీస్ యూత్‌తోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌ను అందరికీ కనెక్ట్ అవుతూ.. దక్షిణాదిలోనే కాదు.. ఇండియా మొత్తంలో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ షోగా నిలిచి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. సేవ్ ది టైగర్స్ ఇండియాలోనే అన్ని ఓటీటీ మాధ్యమాల్లో వచ్చిన వెబ్ సిరీస్‌ల్లో టాప్ 3 స్థానంలో నిలవడం విశేషం.